సాక్షి అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం, 28, ఆగస్టు, 2022



పొంగిన గెడ్డలు, వాగులు

జిల్లాలో శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి వాగులు, గెడ్డలు పొంగి ప్రవహించాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. జనజీవనం స్తంభించింది. ఘాట్‌రోడ్లో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. 8లో

కొర్ర పండగ సందడి

గిరిజన గ్రామాల్లో కొర్ర పండగ సందడి నెలకొంది. పూర్వీకుల నుంచి ఈ పండగను రెండు రోజులు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. 8లో



గంజాయి వనంలో ఉద్యాన వెలుగులు

ఒకప్పుడు గంజాయి వనాలు.. నేడు పండ్ల మొక్కలు, వివిధ రకాల పంటలతో కళకళలాడుతున్నాయి. ఏజెన్సీలో గంజాయి సాగును సమూలంగా అంతమొందించిన ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే గిరి రైతులకు దీర్ఘకాలికంగా ఆదాయాన్నిచ్చే పండ్ల మొక్కలను పంపిణీ చేసి నాటించింది. వ్యవసాయ పంటలను ప్రోత్సహించే దిశగా రాయితీపై విత్తనాలు అందజేస్తోంది.

- ధ్వంసం చేసిన ఆరు వేల ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటలు
- ఇప్పటికే పండ్ల మొక్కలు నాటిన గిరిజనులు
- 90 శాతం రాయితీతో రాజ్‌మా విత్తనాల పంపిణీకి ఏర్పాట్లు
- 2,500 ఎకరాలకు ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాల పంపిణీ
- గంజాయి సాగుకు ప్రత్యామ్నాయ దిశగా కీలక అడుగులు



హుకుంపేట మండలం మారుమూల గుర్రాలతోట ప్రాంతంలో గంజాయికి ప్రత్యామ్నాయంగా సాగు చేస్తున్న మొక్కజొన్న, బీన్స్, కంది పంటలు

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం: అల్లూరి సీతారామరాజు జిల్లాలో గత ఏడాది సుమారు ఆరు వేల ఎకరాల్లో గంజాయి పంటలను యాక్షన్ ప్లాన్ ద్వారా పభుత్వం పూర్తిగా ధ్వంసం చేసింది. అక్కడే సుమారు 2,500 ఎకరాల్లో రికార్డ్స్ ఆఫ్ ఫారెస్ట్ రైట్స్ (ఆర్‌వోఎఫ్ఆర్) పట్టాలను కూడా పంపిణీ చేసింది. మరోవైపు ఇక్కడ 90 శాతం రాయితీతో రాజ్‌మా విత్తనాల పంపిణీకి ఏర్పాట్లు చేసింది. పసుపు సాగు చేపట్టేందుకు రైతులకు అవసరమైన సహకారం అందించేందుకు కార్యాచరణ రూపొందించింది. గతంలో గంజాయి ఘాటుతో నిండిన మన్యం మారుమూల ప్రాంతాల్లో ఇప్పుడు పండ్ల తోటల పరిమళాలు విరజిమ్ముతున్నాయి.


ప్రత్యామ్నాయమే మార్గం..!

గిరిజనులు పండించే వ్యవసాయ ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధర లేకపోవడం, ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతిన్నా అప్పటి పాలకులు సరిగ్గా పట్టించుకోని నేపథ్యంలో గిరిజనులు గంజాయి సాగుపట్ల ఆకర్షితులయ్యారు. దీంతో క్రమేపీ సాగు విస్తీర్ణం పెరిగి ఏకంగా పదివేల ఎకరాలు దాటిపోయింది. ఎక్కడికక్కడే నిఘా పెట్టి తక్కువ వ్యవధిలో గతంలో ఎన్నడూ లేని విధంగా కేసులు నమోదు చేశారు. ఫలితంగా గతేడాది వరకు సగటున పదివేల ఎకరాల్లో సాగయ్యే గంజాయి పంట రెండేళ్లలో మిగతా 2వ పేజీలో ▶

రాజ్‌మా విత్తనాలు సిద్ధం

- 2,600 క్వింటాళ్ల పంపిణీకి ఏర్పాట్లు
- అసలు ధర కిలో రూ.148
- రాయితీ పోను చెల్లించాల్సింది రూ.14.80

సాక్షి,పాడేరు : ఏజెన్సీలోని రాజ్‌మా పంటకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందిస్తోంది. దీనిలో భాగంగా 90శాతం రాయితీపై విత్తనాలు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ సీడ్స్‌ను ఆదేశించింది. రాజ్‌మా పంట ఏజెన్సీ వ్యాప్తంగా 9,500 హెక్టార్ల సాగవుతోంది. ఇందుకు 4600 మిగతా 2వ పేజీలో ▶



రాజ్‌మా విత్తనాలు

30న జెడ్పీ సమావేశం

సాక్షి, పాడేరు : ఒకటో తేదీన జరగాల్సిన విశాఖ జెడ్పీ సర్వసభ్య సమావేశం అనివార్య కారణాల వల్ల ఈనెల 30 ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్టు సీఈవో డి.సత్యనారాయణ తెలిపారు. జెడ్పీ సభ్యులు, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల అధికారులు ఈ మార్పును గమనించాలని కోరారు.

అల్లం ధర పతనం

- నష్టాల బారిన రైతులు
- ఏజెన్సీలో రూ.15కు వ్యాపారుల కొనుగోలు
- మైదానంలో కిలో రూ.50కు విక్రయం

- 2లో



హుకుంపేట సంతలో వ్యాపారులు భారీగా కొనుగోలు చేసిన అల్లం

క్లుప్తంగా...

బైక్‌ను ఢీకొన్న ఆటో.. వ్యక్తి మృతి

హుకుంపేట: మండలంలోని భీమవరం పంచాయతీ రామచంద్రపురం సమీపంలో హుకుంపేట–బాకూరు ప్రధాన రహదారి వద్ద ఎదురుగా వస్తున్న బైక్‌ను ఆటో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న సుకూరు పంచాయతీ మేబ్బ గ్రామానికి చెందిన బాలన్న (45), సింహాచలం తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వీరిని స్థానికులు ప్రైవేటు వాహనంలో పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలన్న మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన సింహాచలాన్ని మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది. ప్రమాద సమాచారం తెలుసుకున్న బాలన్న కుటుంబీకులు ఆస్పత్రికి చేరుకున్నారు. కన్నీరుమున్నీరుగా విలపించారు. ఆస్పత్రి ప్రాంగణంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

పర్యాటకుల కారు బోల్తా

అనంతగిరి: మండలంలోని ములియగుడ సమీపంలోని భారత్ పెట్రోల్ బంక్ మలుపు వద్ద పర్యాటకుల కారు అదుపుతప్పి బోల్తాకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు పర్యాటకులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. విశాఖ నుంచి అరకువైపుగా కారులో వెళుతుండగా ములియగుడ భారత్ పెట్రోల్ బంక్ మలుపు వద్ద అదుపుతప్పి బోల్తా కొట్టింది.

అల్లం ధర పతనం

సాక్షి,పాడేరు : గిరిజన ప్రాంతాల్లో రైతులు సేంద్రియ విధానంలో సాగు చేస్తున్న అల్లంకు రెండు వారాల నుంచి గిట్టుబాటు ధర కరువైంది. అనకాపల్లి, విశాఖపట్నం, గాజువాక, విజయనగరం, తుని, రాజమండ్రి ప్రాంతాల్లో కిలో అల్లం రిటైల్‌గా రూ.50 నుంచి రూ.60కు వ్యాపారులు విక్రయిస్తున్నారు. అదే వ్యాపారులు గిరి రైతుల వద్ద కారుచౌకగా కిలో రూ.15కు కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారులంతా సిండికేట్‌గా ఏర్పడి గిరి రైతులకు గిట్టుబాటు ధర రాకుండా చేస్తున్నారు. అష్టకష్టాలుపడి అల్లాన్ని సేకరించి సంతలకు కాలినడకన మోసుకువస్తున్న గిరిజన రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడంతో ఉసూరు మంటున్నారు. పాడేరు, అరకు, ముంచంగిపుట్టు, హుకుంపేట వారపు సంతల్లో అల్లం ధర పతనంతో గిరి రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ధర పెరుగుతుందన్న ఆశతో ఉదయం నుంచి సాయంత్రం వరకు వారపు సంతల్లో గిరి రైతులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. అయినప్పటికీ ధర పెరగకపోవడంతో వెనక్కి తీసుకువెళ్లలేక వ్యాపారులు నిర్ణయించిన తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. కలెక్టర్, ఐటీడీఏ స్పందించి గిట్టుబాటు ధర కల్పించాలని వారు కోరుతున్నారు.

దొరగుడను సందర్శించనున్న రాష్ట్ర వైద్య బృందం

ముంచంగిపుట్టు: మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ దొరగుడ గ్రామంలో ఏడుగురు గిరిజనులకు ఆంత్రాక్స్ లక్షణాలు కనిపించడంపై రాష్ట్ర వైద్య బృందం స్పందించింది. విజయవాడకు చెందిన జేడీ (సీడీపీ) డాక్టర్ డి. మోహన్ కృష్ణ, వెటర్నరీ కన్సల్టెంట్(ఎస్ ఎస్‌యూ, ఐడీఎస్‌పీ) సందర్శించి లక్షణాలను పరిశీలించనున్నారు.

మలేరియా తగ్గుముఖం

- మన్యంలో ఐదేళ్లలో తగ్గిన కేసులు
- మంచి ఫలితాలిస్తున్న ప్రభుత్వ చర్యలు



దోమల నివారణకు ఫాగింగ్

రంపచోడవరం: ఏజెన్సీలో మలేరియా జ్వరాల తీవ్రత క్రమంగా తగ్గుతోంది. మలేరియా ఎపిడమిక్ సీజన్‌లో కూడా పెద్దగా మలేరియా కేసులు నమోదు కాకపోవడం ఇందుకు నిదర్శనం. మలేరియా నివారణకు చేపడుతున్న ప్రభుత్వం చేపడుతున్న విస్తృత చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయి. క్షేత్రస్థాయిలో మలేరియా తీవ్రత ఎక్కువగా ఉన్న గ్రామాలను గుర్తించి యుద్ధప్రాతిపదికన మలేరియా నివారణ మందు స్ప్రేయింగ్ పూర్తి చేయిస్తున్నారు. దీనివల్ల దోమల ప్రభావం తగ్గింది. అదేవిధంగా మలేరియా జ్వరాల కేసుల సంఖ్య కూడా తగ్గుతూ వస్తోంది.

మొదట విడత పిచికారీ పూర్తి

జిల్లాలో 22 మండలాల్లో రంపచోడవరం, చింతూరు, పాడేరు ఐటీడీఏ పరిధిలో 4767 గ్రామాలు ఉన్నాయి. అయితే ఏటా మలేరియా నివారణకు తీవ్రత ఎక్కువగా ఉన్న గ్రామాలను గుర్తించి అక్కడ మలేరియా నివారణ మందును రెండు విడతల్లో స్ప్రేయింగ్ చేయిస్తున్నారు. దీనిలో భాగంగా స్ప్రేయింగ్ చేయాల్సిన 1643 గ్రామాలను గుర్తించారు. మొదటి విడత పిచికారి పూర్తికాగా, రెండో విడత నెలాఖరుకు పూర్తవుతుందని అధికారవర్గాలు తెలిపాయి. ఇప్పటికే 1585 గ్రామాల్లో ఇప్పటికే రెండో విడత స్ప్రేయింగ్ పూర్తి చేశారు.

ఐదేళ్లలో మలేరియా కేసుల వివరాలు

సంవత్సరం	సేకరించిన రక్తపూతలు	నమోదైన కేసులు
2017	7122311	9601
2018	548784	3460
2019	637705	1567
2020	557322	1430
2021	625524	836
2022	464060	585 (ఆగస్టు)

జిల్లాలో 6,93,680 దోమ తెరలు పంపిణీ చేశారు. 2020–21లో పంపిణీ చేసిన ఇవి నాలుగేళ్ల పాటు వినియోగించుకోవచ్చు. ఇప్పటికే రెండేళ్లు పూర్తి కావడంతో కొత్త దోమ తెరల కోసం మలేరియా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రస్తుతం మలేరియా కేసులు తక్కువగానే ఉన్నాయి. ఈ ఏడాది ఆగస్టు వరకు 585 కేసులు నమోదయ్యాయి. అయితే మలేరియా మరణాలు సంభవించలేదు. గత ఏడాది 615 కేసులు నమోదు కాగా వీటిలో 10శాతం తగ్గుదల కనిపిస్తోంది. గ్రామాల్లో ఆరోగ్య కార్యకర్తలు పర్యటించి జ్వరపీడితులను గుర్తించి రక్త పూతలు సేకరిస్తున్నారు.అలాగే గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు.

ఆ 24 గ్రామాల్లో..

జిల్లాలో మలేరియా కేసులు ఎక్కువగా ఉండే 24 గ్రామాలను మలేరియా ఆధికారులు గుర్తించారు. వీటిలో భీమవరం, గన్నెల, లబ్బురు, దుంబ్రిగుడ, పినకోట, జి.మాడుగుల, ఉప్పా, మినుములూరు, యూ.చీడిపాలెం, కిలగాడ, పెదబయలు, లుంగపర్తి, అనంతగిరి, రూడకోట, కిల్లోగుడ, ఈదులపాలెం, బోదులూరు, కొండమొదలు, గుర్రేడు, మోతుగూడెం, నెల్లిపాక, కూటూరు, రేఖపల్లిలను గుర్తించారు. ఈ గ్రామాల్లో యాక్టివ్ సర్వేలెన్స్, పాసివ్ సర్వెలెన్స్ ద్వారా రోగులను గుర్తించి మలేరియా చికిత్స అందిస్తున్నారు. మలేరియా వ్యాపించకుండా దోమతెర వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు.ఆర్‌డీటీ కిట్స్ ద్వారా త్వరితగతిన గ్రామస్థాయిలో ఆశావర్కర్ల ద్వారా మలేరియా రోగులను గుర్తించి చికిత్స అందిస్తున్నారు. గ్రామస్థాయి దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్నారు. మురుగు కుంటల్లో గంబూషియా చేపపిల్లలను విడిచిపెడుతున్నారు.



దోమ తెరల వినియోగంపై గిరిజనులకు అవగాహన కల్పిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు

మలేరియా నివారణకు పటిష్ట చర్యలు



దోమతెరలు వినియోగంపై గ్రామస్థాయిలో అవగాహన కల్పిస్తున్నాం. గతంతో పోల్చుకుంటే మలేరియా కేసుల సంఖ్య తగ్గుముఖం పడుతోంది. జిల్లాలో మలేరియా వ్యాప్తికి అధిక వర్షాలు, ఉష్ణోగ్రత, తేమ తదితర పరిస్థితులు అనుకూల అంశం. గ్రామాల్లో మలేరియా నిర్ధారణకు ఆశా వర్కర్లకు కిట్లు ఇచ్చాం. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల మలేరియాను పూర్తిగా నివారించవచ్చు.

–సాంబమూర్తి, దాడి, జిల్లా మలేరియా అధికారి, అల్లూరి సీతారామరాజు జిల్లా

రాజ్‌మా విత్తనాలు సిద్ధం

▶ 1వ పేజీ తరువాయి

క్వింటాళ్ల విత్తనం అవసరమైన గుర్తించిన వ్యవసాయశాఖ ప్రభుత్వానికి నివేదించింది. మొదటి విడతగా ప్రభుత్వం 2,600 క్వింటాళ్ల విత్తనం అందుబాటులో ఉంచింది. చింతపల్లి ప్రాంతంలోని ఆర్‌బీకేలో అందుబాటులో ఉన్నాయి. మిగతా ఆర్‌బీకేల్లో కూడా అందుబాటులోకి తెచ్చే పనుల్లో వ్యవసాయశాఖ నిమగ్నమైంది. కిలో రాజ్‌మా విత్తనాలు ఏపీ సీడ్స్ రూ.148 ధర నిర్ణయించింది. ప్రభుత్వం ప్రకటించిన 90 శాతం రాయితీ మినహాయిస్తే గిరి రైతులు కిలోకు రూ.14.80 చెల్లించాల్సి ఉంటుంది. 90 శాతం రాయితీపై పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధం చేయడంపై గిరి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



చింతపల్లి ఆర్‌బీకేలో రాజ్‌మా విత్తనాలు

గంజాయి వనంలో ఉద్యాన వెలుగులు

▶ 1వ పేజీ తరువాయి

ఆరు వేలకు పడిపోయింది. పోలీసులు, సెబ్, ఐటీడీఏ, సచివాలయ సిబ్బంది సహకారంతో డ్రోన్ల సాయంతో గంజాయి సాగును గుర్తించారు. స్థానిక గిరిజనుల్లో అవగాహన కల్పించి పంటను మూకుమ్మడిగా దాడులు చేసి నాశనం చేశారు. అయితే, ఇక్కడ ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించకుంటే తిరిగి గంజాయి సాగువైపే గిరిజనులు మొగ్గుచూపే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో ఆరు వేల ఎకరాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా తొమ్మిది రకాల పండ్ల జాతులకు చెందిన మామిడి, సీతాఫలం, జామ తదితర మొక్కలను ప్రభుత్వం పంపిణీ చేసింది. అంతేకాకుండా 278 మెట్రిక్ టన్నుల రాజ్‌మాను 90 శాతం రాయితీపై గిరిజనులకు నెలాఖరులోగా పంపిణీకి సిద్ధం చేసింది.

స్వచ్ఛందంగా సాగు వైపు...

మన్యంలో గంజాయి సాగును విరమించాలని ప్రభుత్వం చేపడుతున్న చైతన్య కార్యక్రమాలు, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహంతో గిరిజనులు ఈ ఏడాది స్వచ్ఛందంగా గంజాయి సాగును విరమించారు. ఏటా జూలై, ఆగస్టు నెలల్లో గంజాయి సాగుకు గిరిజనులు సిద్ధమవుతుంటారు. మన్యంలో గంజాయి సాగు నిర్మూలనపై ప్రభుత్వం దృష్టిసారించడంతో గిరిజనుల్లో చైతన్యం వచ్చింది. జి.మాడుగుల, పెదబయలు మండలాల్లోని మారుమూల ప్రాంతాల్లో ఏడాది కాలంగా గంజాయి సాగును పూర్తిగా విరమించారు. మరి కొందరు ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో సాగు చేస్తున్న గంజాయిని కూడా స్వచ్ఛందంగా ధ్వంసం చేశారు. ఇలా.. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ప్రత్యామ్నాయం వైపు అడుగులు వేస్తున్నారు.

విత్తు నుంచి వ్యాపారం వరకూ...: కేవలం ప్రత్యామ్నాయ పంటలు పండించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసి.. చేతులు దులిపేసుకోకుండా.. వారికి పూర్తిస్థాయి సహకారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. విత్తనాలు సరఫరా చేసినప్పటి నుంచి పంటచేతికి వచ్చేంత వరకు సహకారం అందించనుంది. అంతేకాకుండా.. పండిన పంటకు వాల్యూ అడిషన్ అంటే.. జామ్, జ్యూస్‌గా మార్చడం, పల్ప్టింగ్, ఆహార ఉత్పత్తుల తయారీ చేపట్టేందుకు అనుగుణంగా వారిని ప్రోత్సహించనుంది. ఇందులోనూ దళారుల చేతిలో మోసపోకుండా... నేరుగా గిరిజన రైతుల ద్వారా విశాఖలోని రైతు బజారుల్లో ప్రత్యేక స్టాళ్లు, ప్రత్యేక వాహనం ద్వారా రవాణా చేయించి పంట ఆదాయం చేతికొచ్చేంత వరకు గిరిజన రైతులకు అండగా నిలిచేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది.



పెదబయలు మండలం కిముడుపల్లి శివారు పులిగొంది ప్రాంతంలో గంజాయికి ప్రత్యామ్నాయంగా చోడి సాగు

గంజాయి సాగును వదిలిపెట్టాం



గంజాయి సాగును పూర్తిగా వదిలిపెట్టాం. గత ఏడాది ఎక్సైజ్, పోలీసుశాఖలు మారుమూల గ్రామాల్లో గంజాయి తోటలను ధ్వంసం చేయడంతో పాటు గంజాయి సాగు, వ్యాపారాలకు దూరంగా ఉండాలని తమ గ్రామాల్లో అవగాహన సదస్సులు పెద్ద ఎత్తున చేపట్టాయి. అలాగే గంజాయి రుగ్మతల నుంచి తాము కూడా స్వచ్ఛందంగానే బయట పడాలనే ఆలోచనతో ఈ ఏడాది పూర్తిగా దూరమయ్యాం. వాణిజ్య పంటల సాగుకు ప్రాధాన్యం ఇస్తున్నాం. కొండపోడు, మెట్ట, ఇతర వ్యవసాయ భూముల్లో మొక్కజొన్న, కందులు, చోడి, కూరగాయల పంటలను సాగు చేస్తున్నాం.

– పాంగి బాలరాజు, గిరిజన రైతు, గుర్రాలతోట, హుకుంపేట మండలం

ప్రత్యామ్నాయానికి ప్రోత్సాహం



గతంలో గంజాయి సాగు జరిగిన పొలాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తున్నాం. ఇందు కోసం ఉపాధి హామీ పథకంలో తొమ్మిది రకాల పండ్ల మొక్కలను పంపిణీ చేశాం. అంతేకాకుండా ఇందులో ఇప్పటికే అర్హులైన గిరిజనులకు 2,500 ఎకరాల మేర ఆర్వోఎఫ్ఆర్ పట్టాలను పంపిణీ చేశాం. పసుపు సాగును కూడా ప్రోత్సహిస్తాం. ఇంకా రైతులు ఏ పంట పండించుకుంటామన్నా వారికి అన్ని విధాలా సహకరిస్తాం. పండిన పంటలను కూడా మార్కెట్‌కు చేర్చి మంచి ధర వచ్చేవిధంగా చర్యలు తీసుకుంటున్నాం.

– రోణంకి గోపాలకృష్ణ, ఐటీడీఏ పీవో



DRIVING SCHOOL

■ ప్రభుత్వ లైసెన్స్ పొందిన ఓం శ్రీ సాయిరాం లేడీస్ స్కూటర్ డ్రైవింగ్ స్కూల్ ESTD : 2000 స్త్రీలకు సంస్కారవంతమైన నమ్మకమైన శిక్షణకై సంప్ర।। లక్ష్మీ భవాని సీనియర్ ట్రైనర్. ఫోన్ : 94409 93418, 94404 27769 [V- 5201]



■ A.U. డిస్టెన్స్ డిగ్రీ, PG & A.P. Open స్కూల్ 10th మరియు Inter One sitting అడ్మిషన్లు జరుగుచున్నవి. ఫోన్: 73862 63237, 90590 86040 [V- 1399]

■ పద్మావతి స్కూల్ ఆఫ్ నర్సింగ్ విశాఖపట్టణం నందు Staff Nurses" శిక్షణ కొరకు Admissions ప్రారంభమైనవి. ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థిని / విద్యార్థులకు ప్రభుత్వం చేత SC / ST / BC వారికి Scholarship లభించును. సంప్ర: 81423 73735 / 94402 89937. [L-662]

HOME TUTIONS

■ S.S.HOme Tutions LKG - PG SSC / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, + 1, +2), Dip & B.Tech (all Bran). Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 3012]



COMMERCIALPLOT FOR SALE

■ గాజువాక జగ్గుసెంటర్ ఉడా 100 అ।। రోడ్డు K.K.R. వాటర్ పాంట్ ప్రక్కన 350 గ।। కమర్షియల్ ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర : 96036 26627 [V- 1152]

FLAT FOR SALE

■ Luxury 3 BHK Flat 1600 Sft. for Sale in Sujathanagar Very near to BRTS Road (50 Mtrs) with Poshly furnished and High end Amenities. Ph : 78934 42101 [V- 791144]

■ 3800 Sft, 2 BHK Flat Commmercial bit in 1st Floor at Image Towers, Dondaparthy Main Road. Ph : 77319 19854, 99893 72249 [V- 5209]

■ 1500 Sft Flat, North Facing, 1st Flr, Car Parking, Lift etc. 10yrs Old. Nr. Sketing Park, 60 Ft Rd, Muralinagar, No Brokers Plz. Ph : 98851 28080 [V- 1407]

■ 3 BHK E/F 1400 Sft G/F Flat at SKML Bakery - Sweets Back Side, Work in Progress, Akkayyapalem. Cont : 90326 83442 [V- 1409]

■ Ready to occupy New 2 B/R 1127 Sft. Flat with Parking at Atchutapuram Rs 25 Lakhs. Loan Available & VUDA Approved Plot for Sale at ATCHUTAPURAM. Ph : 95507 37266 [V- 1388]

■ 3BHK Flat on 3rd Floor, 2030 Sqft E/F along with 2 Car Parkings in Lansum Greens, Madhavdhara, VSP @ 7400/ Sqft + Corpus fund + Parking cost. Ph : 80088 39568 [V- 5208]

■ Santhipuram Commercial Space 1100 Sft. & 2200 Sft. Madhurawada, Midilapuri Colony, New 2 B/R 1200 Sft. (North). Ph : 98496 66274 [V- 791124]

■ Flat For Sale : Ready to Occupy, 1460 Sft Individual Block, Free Car Parking, 60 ft GNT Master Plan Road. Opp : Shivajinagar, Sanivada. Cont : 99493 04786, 94402 21200 [V-780458]

■ 425 Sq.yds Opp. Ramakrishna School, Near NSTL & 1160 Sft. Flat @ Santhi Nagar, NAD is for sale. Intrested May Contact : 89199 95990 [V- 791206]

■ సుజాతనగర్ BRTS మెయిన్‌రోడ్ నుండి 1 కి.మీలో అండర్ కనస్ట్రక్షన్‌లో ఉన్న 850 E/F, 815 N/F, 685 E/F Sft. ఫ్లాట్స్ అమ్మకం. సంప్ర : 92463 22234, 80197 32899 [V- 1095]

■ పెందుర్తికి దగ్గర్లో అన్ని వసతులతో 2 Bed Room Flats కలవు. భీమిలి సముద్రపు ఫెసెంగ్‌తో ప్లాట్స్ కలవు. ఫోన్ : 81215 32500 [V-2255]

■ 36 Laksh, 880 Sft. 2 BHK North & South Facing, Car Parking, Sheela Nagar Venkateswara Colony NH-5 to 200 Matas distance. Ph : 73306 75464, 91336 49558 [V-1140]

■ 3 BHK Flats 1250 Sft North & South Facing with Super Delux Facilities for Sale at P.M.Palem. Ph : 77300 77282, 91336 14883 [V-541]

■ Opp : Timpany School, 2 Flats Newly Renovated, 2 B/R East (65L) & West, Facing (67L) Singly / Jointly 2300 Sft. Ph : 98661 72502, 94402 23578 [V- 582]

■ Individual Flats, Ready to Occupy 1800 Sft. N/F, Ground, 1st & 5th Floor, Luxury Segment Nr. Panorama Hills, Revenue Layout, Midhilapuri Colony. Ph : 90002 92345 [V- 3667]

■ No GST, 3 B/R EF, WF only 2 per floor 1750 Sft Ready to occupy. All amenities Nr. Gayatri Engg. College, Kommadi. Ph : 98481 99093, 98491 57288 [V- 5104]

■ 900 Sft East, West facing lift, Car parking Masjid Road Back side of SBI ATM, Kailasapuram. Ph : 91215 38353 [V- 5192]

■ 650, 560 Sft 2 BHK East facing two wheeler parking at Board School back side, Allipuram. Ph : 91215 38353 [V- 5175]

■ 2BHK 1000Sft., 3BHK 2000 Sft. all amenities. Under Constructions at Anits Engg. College., Tagarapuvalasa. 7306657599, 6305223737 [G-4980]

■ పెందుర్తి ప్రశాంతి నగర్ పోర్ట్ కళ్యాణ మండపం వద్ద 167గ।। ఫ్లోర్ వైజ్ 1500Sft E/F, 3BHK, VUDA అమ్మకం. BRTS రోడ్ దగ్గరగా. 9131871713, 9494712018 [G-4875]

■ 3BHK Flat For Sale in KSB Pearl, VIMAN NAGAR, Opp: Airport. 150 mtr from highway. it is on 100 road, 1375 sq.ft as per Vasthu. Contact: 8225002922 / 9182625353 [WB-26642]

FOR SALE

■ 3 Bhk, 1450 Sft Flat for Sale Car Parking Generator, 10 years old Vijayanagaram Palace Layout Pedawaltair. 98661 70822 [G-5215]

■ Bumper "Festival Offer" 2022, Ready to Occupy Flats Land Owner Occupation Certificate 1315 SFT 2/ 3 BHK 200/- discount on SFT for the first 5 booking customers. Marikavalasa Madhurawada Landmark: Pollocks International School Toyota Showroom. Contact: 9966121196, 9381203466. [WB-27075]

HOUSE FOR SALE

■ నర్సీపట్నంలో నుండి 5 కి।।మీ।। దూరంలో గల గుండుపాల గ్రామము నందు 2 BHK పిల్లర్స్‌తో కట్టబడిన ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్ర : 99634 11924 [V- 3668]

■ House For Sale. 4-BHK independent duplex house built on East facing plot measuring 140 Sq.Y in a calm locality near HB Colony. Interested, Please Contact 9900104494 [WB-27078]

LAND FOR SALE

■ విశాఖ – నర్సీపట్నం అడ్డురోడ్ జంక్షన్‌కి 2 కి.మీలో దూరంలో 3.6 Acr & యలమంచిలి NH-16 కి దగ్గరలో పెనుగొల్లు ధర్మవరంలో 2.8 Acr అమ్మకం. సంప్ర : 99490 02311, 91103 63849 [V- 791212]

■ 10 Cents Land for sale at K.D.Peta, Gullagonda Mandal, Narsipatnam, Anakapalli District. Cont : 90000 83783 [V- 9607]

■ తగరపువలస "Y" జంక్షన్ పోలిపల్లి నేషనల్ హైవే ఫేసింగ్‌తో 20 సెంట్లు (1000 చ।।గ।।) కమర్షియల్ సైట్, ఈస్ట్ ఫేసింగ్‌తో అమ్మకంనకు కలదు. ఆల్ కమర్షియల్ పర్పస్‌కు అనుకూలం. ఫోన్ : 76720 16183 [V-1230]

■ 1.34 Acres Land, 40'BT Road Land Attached to VUDA App Layout @Korada Village, Padmanabam. Ph : 94929 31969, 90326 30254 [V- 3013]

PLOT FOR SALE

■ GVMC పరిధిలో 5 లక్షలకే 116 గజాలు స్టీల్‌ప్లాంట్‌కి 7 కి.మీ.లో, దువ్వాడకి 9 కి.మీ.లో, అనకాపల్లి 7 కి.మీ.లో డైరెక్ట్ పార్టీ సేల్. ఫోన్ : 62810 62644 [V- 5207]

■ Madurawada commercial 1000 & 500 yds 100 ft Rd E/F, Opp : Cine Police & residencial 1000, 600, 300 yds. Nr. haritha & India Bulls Apartments. Ph : 93939 35119, 93971 71889 [V- 791017]

■ కొత్తవలస ఆదిత్యనగర్ నందు ఈస్ట్ ఫేసింగ్‌లో గల 222 గజాలు (40x50) VUDA Plot అమ్మకమునకు కలదు. LP No.28/2010. ఫోన్ : 94937 07906 [V-1404]

■ సింహాచలంకు 5 కి.మీ.దూరంలో వెంటనే ఇల్లు కట్టుకొడానికి 100, 120, 140, 160, 200, 300 చ।।గ।। స్థలాలు అమ్మకమునకు కలవు. ఫోన్ : 77990 97519 [V- 2048]

■ విజయనగరం అయినాడ జం।। 5వ బెటాలియన్ ఎదురుగా VMRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ 200 చ।।గ।। ఈస్ట్ ఫేసింగ్ ఇంటి స్థలం అమ్మకానికి కలవు. ఫోన్ : 94625 55999 [V- 2369]

■ విశాఖపట్నం–తిమ్మాపురం బీచ్‌రోడ్డుకు అతి సమీపంలో ఉడా అప్రూవల్ లేఅవుట్ నందు నార్త్‌ఫేసింగ్ (40x55) 245 గ।। స్థలం అమ్మకంనకు కలదు. 77299 50617 [G-461]

■ Desapatrunipalem - Parawada (M) 235.5 Sq.yds, Plot No.26, W/F in Residential Area,100 mts From Main Road. Direct Parties Ph: 9000025770/8247292293 [HA-412]

SITE FOR SALE

■ Before INS Kalinga - CHEPALUPPADA (V) - 253 Sq Yrds - Plot No. 110, Compound Wall, South & West 40' Roads - For Sale. Ph : 79810 40301 [V-1378]

■ కె.కోటపాడుకి 3 కి.మీ దూరంలో మరియు దేవరాపల్లికి 2 కి.మీ దూరంలో 100 గజాల స్థలం with land converson తో అతి తక్కువ ధరలకే కలదు. ఫోన్ : 89196 47956, 63046 50830 [V- 791142]

TO - LET

■ 1765 Sft. 3 BHK / 3 Bathrooms Flat, E/F Ground floor, Car parking MVV Pallavi apt. Lawsonsbay colony. VSP. Ph : 99497 16276, 82478 75143 [V- 791758]

■ వైజాగ్, చిన్న వాల్తేరు తమిళవీధిలో, పద్మావతి హాస్పిటల్ ఎదురు ఉన్న 2 పోర్షన్స్ హౌస్ ఫ్యామిలీస్‌కు అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. 95029 46627 [G-3223]

TO-LET COMMERCIAL

■ Industrial Site for Rent 1 Acre site with 2000 Sft Shed and 100 KVA Power @ Pendurthi Industrial Estete. 8121003929 [G-5216]

WANTED RESTAURANT

■ విశాఖపట్నం సిటీలో జగదాంబ, రామాటాకీస్, MVP కాలనీ, డైమాండ్ పార్క్ ఏరియాలలో & మేజర్ లోకేషన్‌లో రన్నింగ్‌లో ఉన్న రెస్టారెంట్ అద్దెకు / లీజుకు కావలెను. సంప్ర : 91336 95666 [V- 1151]

WATER PROOFING

■ P.S. Water Proofing Solutions. slab leakages, Bathroom floor leakages, all building Water proofing solutions. Ph : 98484 79406, 80084 55377 [V- 780457]

WANTED COMMERCIAL SPACE

■ A Leading Private Sector Bank Requires Commercial Premises with 800 to 1000 S.Ft, Carpet area for Lease in Visakhapatnam at Following Locations: Balayya Sastry Layout, Collector Office Junction, Health City (Arilova), Beach Road (Kirlampudi layout), Pendurthi, Sampath Vinayak Temple Road. Sankar Matam Road, Urvasi Junction, Endada. Dondaparthy, Madhavdhara. Simhachalam Temple Road (Petrol Bunk Junction), Maddilapalem, Poorna Market. Contact Numbers: Ravisankar - 95156 00450 Shrinivas Bhosale - 89718 10072 . [C-790102]



■ ఆరాధ్య ఓల్డేజ్ హోమ్ & హోమ్ కేర్ సర్వీసెస్ సంస్థలో వృద్ధులను, బెడ్‌పేషెంట్లును చూసు కొనుటకు, సంపన్నుల ఇళ్ళల్లో పని చేయుటకు 20-40 ఏళ్ళ యువతీ యువకులను పంపించ బడును. ✆ : 78160 90234, 87122 43181 [R-4936]

AGRI BUSINESS

■ మొక్కలకు సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు : ఫెర్టిలైజర్, బాక్టీరిసైడ్, ఫంగిసైడ్, వైరిసైడ్, నెమటిసైడ్ కమిషన్ మీద సేల్స్‌కు డీలర్స్ కావలెను. గోమాత ఓర్గానిక్స్. ఫోన్ : 95815 84722, 86393 44628 [V- 9561]

శ్రీ గాయత్రి దేవి జ్యోతిష్య పీఠం

■ స్త్రీ, పురుష వశీకరణం, దాంపత్యంలో అనుమానాలు, ఎంత కష్టపడినా అభివృద్ధి చెందలేదా? ఎలాంటి కఠిన సమస్యలున్న 6 రోజుల్లో శాశ్వత పరిష్కారం. ఫోన్ ద్వారా జ్యోతిష్యం చెప్పబడును. సెల్: 9036923226. [A-2866]



BUSINESS OFFER

■ మన విశాఖపట్నంలో అతి తక్కువ ధరలో 99% ప్యూర్ హెర్బల్ షాంపూ లభించును. మొదటి నాలుగు నెలలు కంటిన్యూగా తీసుకుంటే ఐదో నెల ఫ్రీగా ఇవ్వబడును. & ఫ్రీ డెలివర్ చేయబడును. ఫోన్ : 91215 40500 [V- 791802]

■ వివేకం వెల్త్ మేనేజ్‌మెంట్‌తో భాగస్వాములుగా చేరడానికి పార్టనర్స్ కావాలి. ఫోన్: 90305515698కి సంప్రదించండి. [HA-24531]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్: 9310515624, 8800496710. [IA-080]

FINANCIAL SEVICES

■ For Incomtax Returns, GST, FSSAI, Firm, Labour Registrations, Business Loans, Project Reports. Ph: 63097 34979 [G-5214]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 76]

OLD AGE HOME

■ శాంతి హెల్త్ కేర్, వృద్ధులకు మీ ఇంటివద్దకే వచ్చి సేవలు అందిస్తాము, పనిచేయుటకు మనుషులు పంపిస్తాము. సంప్రదించవల్సిన ఫోన్ : 97055 90011 [V- 778048]

■ విశాఖ లైఫ్ కేర్ సీతమ్మధార డాక్టర్స్ కోలనీలో వృద్ధులకు, మంచాన వున్నవారికి ఆధునిక వసతులతో పాటు భోజన, డాక్టర్స్, నర్స్, ఆయా సదుపాయం. మీ ఇంటి వద్దకే మా సేవలు. ఫోన్ : 98482 99968, 98487 99968 [V-11215]

■ వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరఫి మరియు మీ ఇంటివద్దకే సేవలు. మురళీనగర్. సెల్: 96404 28395 [V- 791803]

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం।। వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 791804]

■ యెహోవనిస్ Seniors Citizen Home: వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరఫి మరియు మీ ఇంటివద్దకే సేవలు. మాదవదార : 97047 13010 [V- 791805]

PERSONAL

■ Earn Money from your Kitchen Record Recipe, Send Video, Get Money - రాజుగారి వంటిల్లు. ఫోన్ : 70041 71788 [V- 288]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని।।ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-1376]

T.V. REPAIR

■ SVS TV రిపేర్స్ : 83677 16961 LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం।। Ex, 5 సం।। వారంటీ కలదు. [V-791214]



■ S3 గ్రూప్స్ సంస్థ నందు పనిచేయుటకు పర్సనల్ అసిస్టెంట్, ఆఫీస్ MD మరియు అకౌంటెంట్ ఆఫీసర్స్ (Females) కావలెను. జీతం : అర్హత బట్టి, Age : 19 to 35 yrs, హస్టల్ వసతి కలదు. Interview Date : 30-08-22. ఫోన్ : 97045 38022 [V- 778114]

■ పరవాడ ఫార్మా కంపెనీలో పనిచేయుటకు 10th పాసైన మేల్ సెక్యూరిటీ సూపర్‌వైజర్లు / సెక్యూరిటీ గార్డులు కావలెను. 8 గంటల డ్యూటీ, 26 రోజులకి జీతం : 16,000 మరియు 14,800. ఫోన్ : 95025 69929 [V-1411]

■ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేయుటకు 10th పాసైన మేల్ / ఫిమేల్ సెక్యూరిటీ గార్డులు కావలెను. 8 గంటలు డ్యూటీ, 26 రోజులకి జీతం : 12,000/- PF + ESI కలదు. ఫోన్ : 99488 42054, 80197 26164 [V-1391]

■ సాత్వికాస్ మిల్లెట్స్ ఫుడ్ ప్రొడక్ట్స్ వారి ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి జిల్లాల వారిగా డిస్ట్రిబ్యూటర్ కావలెను. సంప్ర: దివా ఫుడ్ డిస్ట్రిబ్యూటర్స్, www.sathvikas.in ✆ 9014078914, 9966660227. [T-1140410]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి పార్ట్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 10,000– 15,000 వరకు సంపాదించే అవకాశం. ఫ్రీ బుక్‌లెట్ కొరకు. 8309974722 [G-784297]

■ ప్రముఖ కంపెనీకి Sr & Jr అకౌంటెంట్స్ ఆఫీస్ బాయ్స్, పర్సనల్ సెక్రటరీ, డ్రైవర్స్, లేడీ డ్రైవర్స్, కుక్స్ (భార్యాభర్తలు) బౌన్సర్స్ సివిల్ ఇంజనీర్స్ కావలెను. ✆ : 63035 92174, 63027 63044 [R-4935]

■ వృద్ధులను, బెడ్ పేషెంట్‌లను పక్షవాతం ఉన్నవారిని వారి ఇంటివద్దనే ఉంటూ చూసుకొనుటకు ఆడ మరియు మగ ఆయాలు, కేర్‌టేకర్స్, నర్సులు విజయవాడ కావలెను. జీతం 12K - 25K ✆ 91608 35559, 78158 35561 [B-363]

■ Wanted Female Civil Diplomo Holder / Computer Operator to work at Pendurthi, VSP. Ph : 99899 76995 [V- 791759]

■ విశాఖపట్నం నందు లాడ్జిలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (M), రూమ్ బాయ్ (M) / హౌస్ కీపింగ్ (F) కావలెను. ఫోన్ : 92462 34599 [V- 1150]

■ ప్రముఖ కార్పొరేట్ సంస్థయందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. హౌస్‌వైఫ్స్, రిటైర్డ్, VRS, టీచర్స్ ఫుల్ / పార్ట్ టైం. (ఆడవారు మాత్రమే) సంప్రదించండి : పి.శ్రీదేవి. ఫోన్ : 94925 75803 [V- 1149]

మరిన్ని క్లాసిఫైడ్స్ 6వ పేజిలో

సాక్షి సండే క్లాసిఫైడ్స్

■ మధురవాడ ఏరియా డ్రైవర్లకు శుభవార్త. మారికవలసలో కోళ్ల ఫారం నుండి కోళ్ల వ్యాన్‌లో (407) రాత్రి సమయంలో నడిపే డ్రైవర్స్ కావలెను. ఫోన్ : 94406 11329, 99088 96919
[V- 9604]

■ ★వాహనం Seizing ఏజెన్సీలో పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్ / డ్రైవర్స్ (లైట్ & హెవీ Vehicle). ★ బ్యాక్ అండ్ ఆఫీస్ పనిచేయుటకు (M) కావలెను. కంప్యూటర్ నాలెడ్జ్ Two Wheeler Must. ఫోన్ : 98492 15462
[V- 911]

■ బాదం మిల్క్ ఇండస్ట్రీలో వర్క్ చేయుటకు సేల్స్‌గర్ల్స్ కావలెను. డ్యూటీ టైం : 9:30 to 5:30 PM. Sal : 8,000/-. ఫోన్ : 78938 13034
[V- 791809]

■ Real Estate Officeలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (Female) కావలెను. Qlf Inter above. Age : 30 Years above. అక్కయ్యపాలెం. ఫోన్ : 81436 64468
[V- 791810]

■ కంప్యూటర్ ఆపరేటర్ – 2 Nos, Sal : 10,000/-, టెలీకాలర్స్ – 4. Sal : 11,000/-. రిసెప్షనిస్ట్ – 2, Sal : 10,000/-, కలక్షన్ బాయ్స్ –1, Sal : 12,000/- + పెట్రోల్. ఫోన్ : 99482 86429
[V- 791807]

■ శ్రీ బాలాజీ గ్రూప్ గాజువాక ఆఫీస్‌లో టెలీ మార్కెటింగ్ చేయుటకు స్త్రీలు కావలెను. ఫిక్స్‌డ్ శాలరీ మరియు ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్ర : 76759 76859
[V- 791219]

■ Wanted Hindi Teachers to Teach 6th to 10th Salary Negotiable Bhavisya E.M.School Opp : Chandu Sweets, Poornamarket. Ph : 90006 58421
[V- 791218]

■ Wanted Experienced Teachers to Teach English for The classes 9th and 10th class at Marvel School, B.C.Road, New Gajuwaka. Cont : 96665 55599
[V- 791217]

■ Wanted Marketing Executive with Basic Medical Knowledge to work in Dentel Clinic. Ph : 98481 04060
[V-749998]

■ Wanted F/P Time Employees (Gents) For a Tea Franchisce Store (Nr. Jagadamba) Visakhapatnam. Sal : 10k Negotialbe (Full Time) + Accommodation. Part Time 4 to 6 hours, Daily, (Sal : 5k to 7k). Ph : 87123 64133, 98855 41820
[V- 791808]

■ ఆఫీస్ బాయ్స్, హెల్పర్స్, సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్, క్లీనింగ్, వంట పని వారు కావలెను. RSR కన్సల్టెన్సీ 3rd ఫ్లోర్, విమల్ షోరూమ్ పైన జగదాంబ సెంటర్, వైజాగ్. వాట్సాప్ : 77029 59468
[V-286]

■ బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు 10th to డిగ్రీ వరకు చదివిన యువకులు కావలెను. వయస్సు : 25సం॥లోపు, జీతం : 20K to 30K. ఫోన్ : 95155 93923
[V- 791755]

■ బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు డిగ్రీ/ B.Tech / MBA చదివిన 25సం॥ లోపు ఫిమేల్స్ కావలెను. జీతం : 15వేలు + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. ఫోన్ : 93855 55588
[V-791756]

■ ఉద్యోగ అవకాశం : ISO సర్టిఫైడ్ ప్రముఖ సంస్థ నూతన బ్రాంచ్ వైజాగ్, హైదరాబాద్‌లో పనిచేయుటకు Rtd. ప్రైవేటు & Govt. ఇన్సూరెన్స్ రంగాలవారు 1) అసోషియేట్ జనరల్ మేనేజర్స్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్స్, బ్రాంచ్ డలవప్‌మెంట్ ఆఫీసర్స్ అర్జంటుగా కావలెను. స్త్రీలకు నో ఫీల్డ్ వర్క్, వర్క్ ఫ్రమ్ హోమ్ కూడా కలదు. ఆదాయం + ఇన్సెంటివ్స్ 80,000/- టు 1,60,000/- పై బడి ఉద్యోగ నియామకం. ఇంటర్వ్యూలో నిర్ణయిస్తాం. డి.సురేష్ పట్నాయక్. ఫోన్ : 90145 59021, 83339 69355
[V- 578]

■ Wanted Telecallers (Female) Team Leader for Digital Media Promotion Company. Qlf : Degree, Exp. Min One Year. Salary : 10k to 25k + Incentives . Ph : 99859 27377
[V-791149]

■ భారత్ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో పనిచేయుటకు డిగ్రీ చదివిన ఫిమేల్స్ టెలికాలర్స్ / కంప్యూటర్ ఆపరేటర్స్‌గా పనిచేయుటకు కావలెను. వయస్సు : 23సం॥లోపు, జీతం : 15వేలు. ఫోన్ : 99661 82900
[V- 791754]

■ Power Media Event Management Hiring Marketing Managers with Good Communication Skills Any Degree, MBA (Male & Female). Ph : 98851 29483, 99498 48943
[V-791148]

■ వైజాగ్ వృద్దుల ఆశ్రమంలో పనిచేయుటకు ఆయాలు, నర్సులు కావలెను. భోజనం + వసతి ఉచితం. జీతం : 10,000/– ఫోన్ : 96404 28395, 99598 04466
[V- 791145]

■ NAD జంక్షన్ ఆఫీసులో పనిచేయుటకు Male & Female జీతం మరియు కమీషన్ Basic మీద కావలెను. ఫోన్ : 77802 93389, 93904 57672
[V-1147]

■ Wanted Lady Teachers with 3 years Exp. from LKG to 2nd Std, English fluency must. * N.T.School, Akkayyapalem, VSP-16. Ph : 93907 09459
[V-3668]

■ ఆర్గానిక్ ప్రొడెక్ట్స్ (హెల్త్, పర్సనల్, అగ్రికల్చలర్), ఆయుర్వేదిక్ మస్కిటో ప్రొడెక్ట్స్ సేల్స్ కొరకు డిస్టిబ్యూటర్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. సీతంపేట, వైజాగ్. ఫోన్ : 70953 13906
[V-2113]

■ మెస్‌లో పనిచేయుటకు వంట మనుషులు కావలెను. Service చేయుటకు స్త్రీ / పురుషులు, కటింగ్ మాస్టర్స్, Assistant కావలెను. పనిచేయు సమయం : 6am to 4pm. ఫోన్ : 81794 39944
[V- 906]

■ Part Time work from home with team support Eligibility : all 18 years above employees, students, housewife retired persons. Ph : 80960 63381
[V-9600]

■ Wanted Teachers & Academic Coordinator Female Fluency in English. Ideal Lead Shool, Rajeev Nagar Road, Kurmannapalem. Ph : 92992 56828
[V-1148]

■ OLA, UBER లలో అనుభవం కల్గిన కార్ డ్రైవర్లు కావలెను. పెదవాల్తేరుకి దగ్గరగా ఉన్న వారికి ప్రాధాన్యత Cont : కమాండర్ RRK మూర్తిగారు. ఫోన్ : 99081 31420
[V- 3052]

■ విరూపాక్ష హస్తకళలు షాపులో పనిచేయుటకు ఆడ, మగ హెల్పర్స్ కావలెను. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రక్కన, హోటల్ దసపల్లా కాంప్లెక్స్, జగదాంబ సెంటర్, విశాఖపట్నం ✆ 94409 90985
[B-370]

■ ★★ ₹ 2000/- GST లైసెన్స్‌తో ఫైనాన్స్/ కిరాణా/ రియల్ ఎస్టేట్ కాల్ సెంటర్ జాబ్ ★ రోజూ ఆదాయం ★ M/F 18 to 72, Govt. ఎంప్లాయిస్‌కు ఫైనాన్స్/హౌసింగ్ లోన్స్ సంప్ర: మ్యారేజ్ బ్యూరో ప్రసాద్ ✆ : 73823 72672 ★★
[R-767]

■ శామ్ టొబాకో ఇండియా ప్రైవేట్‌లిమిటెడ్ వారి ఉత్పత్తులను విక్రయించడానికి విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం ప్రాంతాలవారీగా స్టాక్ పాయింట్, డిస్ట్రిబ్యూటర్స్ మరియు ASM, SO మరియు ISR కావలెను. PH:9502151416, 8884553403.
[S-745989]

■ Wanted BTech Mech. Freshers for Trainee Role at Patancheru Hyd Manufacturers of Aerospace, Defence, Power Salary 12k. with accommodation Email: industries.bhargava@gmail.com
[WB-25050]

■ ప్రముఖ బ్యూటీ పార్లర్ నందు వర్క్ చేయుటకు టెలికాలర్స్, హౌస్‌కీపింగ్, స్పాథెరపిస్టులు కావలెను. ✆ 79935 85613, 80968 72460
[B-381]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 16k - 30k. ఫోన్: 9640258899 / 9640198899.
[H-783623]

■ ప్రముఖ ISO Certified కం.లో పనిచేయుటకు అనుభవం గల సూపర్ వైజర్స్, ఫీల్డ్‌ఆఫీసర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 16K- 22K కన్సల్టెన్సీ కాదు. అచ్చుతాపురం. 9989806121
[HA-8337]

■ Paramount Med Ag VSP Require M/F Candidate for Billing, packing and Deliveries. Call: 8333905214.
[HA-4276]

■ షిర్డీ సాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పని చేయుటకు లేడీ వార్డెన్స్, నర్సులు, ఆయాలు, వార్డ్ బాయ్స్ భార్యాభర్తలు కావలెను. ఫోన్: 9391036931 / 9246585901.
[HA-8326]

■ కావేరి అగ్రీ P.vt. కంపెనీ నందు Data Forword చేయుటకు యువతి/ యువకులు కావలెను. జీతం:13000– 18000/–, P/T టైం. 9032238920, 9631767312
[G-1650]

■ Wanted Female Personal Asst Age 35 to Work in Consultency off at MVP. Cont: 83281 90268
[G-5213]

■ District wise Marketing Managers Male & Female, Good Salary + Percentage. Contact: 9059481146, 9059681146
[G-598]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బాలుడికి మెరుగైన వైద్యం అందిస్తాం

• రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మిని కలిసిన విద్యార్థి ఆకాష్ కుటుంబ సభ్యులు



ఆకాష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న అంగన్‌వాడీ యూనియన్ సభ్యులు, దాతలు

రాజవొమ్మంగి/అడ్డతీగల: గుండె సమస్యతో బాధపడుతున్న రాజవొమ్మంగికి చెందిన గిరిజన విద్యార్థి చీడి పూర్ణ ఆకాష్(8)కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పూర్తి వైద్యం అందజేస్తామని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. స్థానిక ఎంపీపీ పాఠశాలలో నాలగవ తరగతి చదువుతున్న ఆకాష్ గుండెకు రంధ్రం పడి తీవ్ర అనారోగ్యకర పరిస్థితులను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఆకాష్‌ను తీసుకొని తల్లిదండ్రులు శనివారం ఎల్లవరంలోని ఎమ్మెల్యే ధనలక్ష్మిని కలిశారు. వైద్యం కోసం ఆర్థిక స్తోమత లేదని, పేదవారమని సహాయం చేయాలని, తమ కుమారుడిని ప్రాణాపాయం నుంచి కాపాడాలని వారు ఎమ్మెల్యేకు మొరపెట్టుకొన్నారు.దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ధనలక్ష్మి వెంటనే గుండె ఆపరేషన్‌కు ఎంత ఖర్చయినా సీఎం సహాయనిధి నుంచి సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే తిరుపతిలోని పద్మావతి హాస్పిటల్ యాజమాన్యంతో ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడి శస్త్రచికిత్సకు ఏర్పాట్లు చేశారు. దీంతో ఆకాష్ తల్లిదండ్రులు చీడి శ్రీనివాస్, రాధాకుమారి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆకాష్ వైద్యం కోసం దాతల సాయం

రాజవొమ్మంగి: గుండె సమస్యతో బాధపడుతున్న చీడిపూర్ణ ఆకాష్ కోలుకోవాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు. ఆకాష్‌కు మెరుగైన వైద్యం కోసం అంగన్‌వాడీ కార్యకర్తలందరూ కలిసి శనివారం రూ.10వేలు, స్థానిక హోంనీడ్స్ వ్యాపారి మల్లిరెడ్డి గోవింద్ రూ.5వేలు, లబ్బర్తి ఎంపీటీసీ సభ్యుడు గొల్లపూడి పెద్దిరాజు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు.తామంతా అండగా ఉంటామని వారు ధైర్యాన్ని ఇచ్చారు.

ఉపాధి పనులపై రైతులకు అవగాహన



అల్లంపుట్టులో గిరిజనులతో మాట్లాడుతున్న నీటి యాజమాన్య సంస్థ జిల్లా పీడీ రమేష్ రావన్

పెదబయలు: గ్రామాల్లో హార్టీకల్చర్ శాఖ చేపట్టే ఉపాధి పనులపై రైతులకు అవగాహన కల్పించాలని, ఉపయోగాలు వివరించాలని నీటి యాజమాన్య సంస్థ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ రమేష్ రావన్ అన్నారు.మండలంలోని అడుగులపుట్టు గ్రామ సచివాలయాన్ని ఆయన శనివారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. అనంతరం నూతనంగా నిర్మాణంలో ఉన్న సచివాలయ భవనాన్ని, ఎస్‌డబ్ల్యూపీఎస్ షెడ్లను పరిశీలించారు.అనంతరం పంచాయతీలోని అల్లంపుట్టు గ్రామంలో పర్యటించి, హార్టీకల్చర్ ఫిట్టింగ్ వర్క్‌లను పరిశీలించి, గ్రామస్తులతో మాట్లాడి,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.నీటి యాజమాన్య సంస్థ ద్వారా జరిగే పనులను గ్రామస్తులకు వివరించారు. అనంతరం పెదబయలు ఉపాధి హామీ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మండలంలో జరుగుతున్న పనులపై ఆరా తీశారు. రికార్డులను పరిశీలించారు. ఏపీవో కెఎల్ఎన్‌మూర్తి ఉన్నారు.

ఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్ఐ కరక రాము, నిర్వాహకులు కోన ప్రకాష్, డాక్టర్ చలపతి

అనంతగిరి: గిరిజన యువత ఉద్యోగకావశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ కరక రాము అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లోని స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులకు సంబంధించిన కరపత్రాన్ని ఎస్ఐ చేతుల మీదుగా నిర్వాహకులు కోన ప్రకాష్, డాక్టర్ చలపతి శనివారం ఆవిష్కరించారు. ఎస్ఐ రాము మాట్లాడుతూ యువతకు ఉపాధి నైపుణ్యత కోసం డీడీయూజీకేవై ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్, స్పోకెన్ ఇంగ్లిష్, కంప్యూటర్ అండ్ కమ్యూకేషన్ స్కిల్, పర్సనాల్టీ డెవలప్‌మెంట్ తదితర కోర్సుల్లో ఆరు నెలల పాటు ఉచిత శిక్షణ, వసతి సౌకర్యం కల్పించి, ట్రైనింగ్ అనంతరం ఉద్యోగావకాశాలను కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు. మరిన్ని వివరాలకు 9100466665, 9985806764 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

బెల్లం ధరలు



అనకాపల్లి బెల్లం మార్కెట్‌కు శనివారం 287 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
మొదటి రకం	3,000	4,310
రెండో రకం	3,800	3,160
మూడోరకం	2,400	2,790

విశాఖ బులియన్

24 క్యారెట్స్(10 గ్రా.)	రూ.52,360
22 క్యారెట్స్(10 గ్రా.)	రూ.48,000
వెండి(కిలో):	రూ.63,400

చికెన్ ధరలు



చికెన్ (కిలో) (వెన్‌కాబ్)

బ్రాయిలర్ (లైవ్)	: రూ.125
స్కిన్	: రూ.220
స్కిన్‌లెస్	: రూ.230

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు రూరల్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి అన్నారు. మండలంలోని డోకులూరు గ్రామ సచివాలయం పరిధి బర్సింగి పంచాయతీ గడ్డివలస, బర్సింగి గ్రామాల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఆయా గ్రామాల్లో 125 గడపలను సందర్శించి, సంక్షేమ పథకాలు అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తాగు నీటి సమస్య పరిష్కారించాలని, పక్కా రోడ్డు కోసం గ్రామస్తులు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలోని పాఠశాల భవనం కూలిపోయి ఏళ్లు గడుస్తున్నా మంజూరు కాలేదని, భవనం మంజూరు చేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి స్పందించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కారిస్తామన్నారు. రైతులంతా తప్పనిసరిగా ఈ–క్రాప్‌లో నమోదు చేసుకోవాలని, తద్వారా ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు నష్టపోతే ప్రభుత్వం నుంచి పరిహారం వస్తుందన్నారు. సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీపీ సొనారి రత్నకుమారి, వైస్ ఎంపీపీ కనకలమ్మ, సర్పంచ్ చిట్టిబాబు, సర్పంచ్‌లు రాంబాబు, రాంబాబు, సన్నిబాబు, పార్వతమ్మ, ఎంపీటీసీలు రామకృష్ణ పాత్రుడు, మాజీ ఎంపీపీలు రమణమూర్తి, మంగ్గన్నదొర, నాయకులు సూరిబాబు, సత్యనారాయణ, మండల బూత్ కన్వీనర్ సుశీల తదితరులు పాల్గొన్నారు.



బర్సింగిలో గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

క్లుప్తంగా...

ఎమ్మెల్యే పాల్గుణను కలిసిన ఎంపీడీవో



అరకు ఎమ్మెల్యే పాల్గుణకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీడీవో వెంకటేష్

అరకులోయ రూరల్: అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణను నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన అరకులోయ ఎంపీడీవో చీపురుపల్లి వెంకటేష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అందరి సహకారంతో ప్రభుత్వ అనుగుణంగా విధులు నిర్వహించి ప్రజలకు సేవలందిస్తానన్నారు.

గంజాయికి దూరంగా ఉండాలి



బూసికొండలో గిరిజనులతో మాట్లాడుతున్న ఎస్ఐ రామకృష్ణ

సీలేరు: పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా సీలేరు పోలీసు స్టేషన్ పరిధిలోని గాలికొండ పంచాయతీలో బూసికొండ తదితర మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను ఎస్ఐ రామకృష్ణ శనివారం సందర్శించారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గంజాయికి దూరంగా ఉండాలని సూచించారు. బొత్తనూరు, బీసుకొండ, పాతుని గుంట, జాజిగొంది గ్రామాల్లో పర్యటించి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి, మందులు పంపిణీ చేశారు. విద్యావంతులైన యువకులు ప్రైవేటు సంస్థల్లో కూడా ఉద్యోగావకాశాలు అందిపుచ్చుకోవాలని ఎస్ఐ రామకృష్ణ పిలుపునిచ్చారు.

వినాయ చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి



అరకులోయ సీఐ దేముడుబాబు

అరకులోయ : అరకులోయ సర్కిల్ పరిధిలోని డుంబ్రిగుడ, అనంతగిరి, అరకులోయ మండలాల్లో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అరకు సీఐ జి.దేముడు బాబు కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉత్సవాలు నిర్వహించే కమిటీలు ముందుస్తుగా పంచాయతీ, విద్యుత్, పోలీసు శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. మైకెసెట్లు, లైటింగ్ తదితర ఏర్పాట్లపై సమీప పోలీసు స్టేషన్‌కు సంప్రదించాలన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా సురక్షిత ప్రాంతాల్లో మండపాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. గణేష్ ఉత్సవాలను నిబంధనల మేరకే భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, పోలీసు నిబంధనలు, చట్టాలను అతిక్రమించిన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

నాడు-నేడు పనులకు శంకుస్థాపన

డుంబ్రిగుడ: గసభ పంచాయతీ మొర్రిగుడ గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాలలో నాడు–నేడు ద్వారా చేపట్టనున్న నూతన గదుల నిర్మాణ పనులకు సర్పంచ్ పాంగి సునీత శనివారం శంకుస్థాపన చేశారు. మాజీ సర్పంచ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



కొత్నాపల్లి గ్రామ సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాల్గుణ తదితరులు

హుకుంపేట: అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా పనిచేయాలని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని కొత్నాపల్లి గ్రామ సచివాలయన్ని ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, మూమెంట్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎమ్మెల్యే పాల్గుణ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పంచాయతీ పరిధిలో ప్రభుత్వ పథకాలు, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ కూడా రాజుబాబు, జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి నైని సత్తిబాబు, మాజీ ఎంపీపీ రవి ప్రసాద్, నాయకులు భూషణ్, రమేష్, సాయి ప్రసాద్ పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న జెడ్పీటీసీ మత్స్యలింగం

హుకుంపేట: పాతకోట గ్రామ సచివాలయాన్ని జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం శనివారం సందర్శించారు. ఆ సమయంలో వెల్ఫేర్ అసిస్టెంట్, డీఏ మినహా సిబ్బంది లేక పోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

అసత్య ప్రచారం తగదు



మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ రామన్న, నాయకులు

అరకులోయ రూరల్: వైఎస్సార్‌సీపీ రాష్ట్రంలో అందిస్తున్న సుపరిపాలన, సంక్షేమ పథకాల అమలు చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వైస్ ఎంపీపీ రామన్న చెప్పారు. వైఎస్సార్‌సీపీ నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అరకులోయలోని ప్రభుత్వ భూములను కబ్జా చేసి లాడ్జీలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, నివాస గృహాలు నిర్మించుకున్న విషయం అందరికీ తెలుసున్నారు. వైఎస్సార్‌సీపీపై ఇకపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. పీఏసీఎస్ పర్సన్ ఇన్‌ఛార్జి శ్రీను, ఎంపీటీసీ సభ్యులు శత్రుగున్, రాంచందర్, భీమరాజు, నాయకులు అర్జున్, సోమేష్, నగేష్, తదితరులున్నారు.

వైఎస్సార్‌సీపీ నేతకు పరామర్శ

జి.మాడుగుల: గత కొన్ని రోజులుగా విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ ఎంపీపీ వడ్లాబు మత్స్యకొండంనాయుడును శుక్రవారం వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమెతో పాటు నాయకులు తదితరులున్నారు.



కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న మత్స్యకొండం నాయుడును పరామర్శిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి

2న సర్వసభ్య సమావేశం

చింతపల్లిరూరల్: మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ వంతల బాబూరావు అధ్యక్షతన వచ్చే నెల 2న నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో లాలం సీతయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులతో పాటు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హాజరు కావాలని ఆయన కోరారు.

ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు అందజేత



పట్టాలు అందజేస్తున్న వీఆర్వో చంద్రశేఖర్

గూడెంకొత్తవీధి : దేవరాపల్లి పంచాయతీ మల్లికార్జుల గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్వోఎఫ్ఆర్ పట్టాలను వీఆర్వో వడ్డే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీలో మంగంపాలెంలో–3, లక్కవరంలో–7, చీడిగొంది లో–16, ఎర్రగెడ్డలో–21, నక్కబండలో–19, దేవరాపల్లిలో–1 మొత్తం 67 ఆర్వోఎఫ్ఆర్ పట్టాలను అందజేసినట్టు చెప్పారు. శేఖర్, వరలక్ష్మి, పరమేష్, సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

గొడుగులు పంపిణీ



గొడుగులు పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

పాడేరు రూరల్ : మండలంలోని తుంపాడ, రాముల పుట్టు గ్రామాల్లో శుక్రవారం విశాఖపట్నానికి చెందిన రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గిరిజనులకు ఉచితంగా గొడుగులను అందజేశారు. సర్పంచ్‌లు చిట్టిబాబు, సూర్యకాంతం, ఎంపీటీసీ సభ్యుడు నర్సింహమూర్తి, పంచాయతీ కార్యదర్శి మత్స్యరాజు, రోటరీ క్లబ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు సుబోధ్‌కుమార్, అవంతిరాజు, శ్రీనివాసరావు, రాధిక తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ షరీఫ్

చింతపల్లిరూరల్: స్థానిక డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై ఎస్ఐ మహమ్మద్ షరీఫ్ శనివారం అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ప్రిన్సిపాల్ ఆచార్య తదితరులున్నారు.

సారా, పులుపు ధ్వంసం



పులుపు ధ్వంసం చేస్తున్న పోలీసులు రాజేశ్వరి, శిరీష

జి.మాడుగుల: వంజరి పంచాయతీ ములకాయపుట్టు గ్రామంలో శుక్రవారం సారా విక్రయాలపై మహిళా పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మహిళా పోలీసులు రాజేశ్వరి, శిరీష 100 లీటర్లు సారా, 50 లీటర్లు పులుపును ధ్వంసం చేశారు. గ్రామాల్లో అక్రమంగా సారా తయారీ, విక్రయిస్తే పోలీస్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

గ్రామాల్లో పశువైద్య శిబిరాలు



పశువుకు చికిత్స చేస్తున్న సిబ్బంది

డుంబ్రిగుడ: సొవ్వ పంచాయతీ పరిధిలోని కరకవలస, పనసవలస, సాగేరివలస, కమలబంద, గొప్పులవలస తదితర గ్రామాల్లో సర్పంచ్ సొయిత ఆదేశాల మేరకు శనివారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 602 పశువులకు, 812 మేకలకు, 910 గొర్రెలకు వైద్య పరీక్షలు చేసి, టీకాలు వేశారు. సిబ్బంది త్రినాథ్‌రావు, మనోజ్, సంజీవ్, అనంత్, అప్పారావు, ప్రకాష్, రాజు, రమేష్, మహేష్ తదితరులున్నారు.

ఏపీటీఎఫ్ నేతలకు నివాళి

సాక్షి,పాడేరు : ఏపీటీఎఫ్ నేతలు సింగరాజు రామకృష్ణయ్య, గుల్లిపల్లి సింహాద్రప్పుడు వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం పాడేరులో నిర్వహించారు. వారి చిత్రపటాలకు నేతలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. జగన్మోహనరావు,శ్యామ్ సుందర్, పోతురాజు, సొంబాబు పాల్గొన్నారు.

కాలేజీ సమస్యలు పరిష్కరించాలి

అరకులోయ రూరల్: స్థానిక డిగ్రీ కాలేజీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిల్లో ప్రభుదాస్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద విద్యార్థులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కాలేజీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అధ్యాపకులను నియమించాలని కోరారు.

పొంగిన గెడ్డలు, వాగులు



ఉధృతంగా ప్రవహిస్తున్న గొట్లుపాడు కాలువ

సాక్షి,పాడేరు : ఏజెన్సీలోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం నుంచి భారీ వర్షం కురిసింది. పాడేరు, జి.మాడుగుల, హుకుంపేట, డుంబ్రిగుడ, అరకులోయ, అనంతగిరి, పెదబయలు, ముంచంగిపుట్టు ప్రాంతాల్లో విస్తారంగా కురిసిన వర్షంతో జనజీవనానికి అంతరాయం ఏర్పడింది. ఏకధాటిగా భారీ వర్షం కురవడంతో మండల కేంద్రాల్లో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఘాట్ ప్రాంతాల్లో కుండపోత వానతో వాహన చోదకులు సమస్యలు ఎదుర్కొన్నారు. పాడేరు పట్టణంతో పాటు సమీప గ్రామాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షానికి ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఏజెన్సీ వ్యాప్తంగా వర్షం కురవడంతో ఖరీఫ్ వ్యవసాయానికి మేలు జరిగినప్పటికీ నీటి ఉధృతికి ప్రధాన వాగులు, గెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.



పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డులో కురుస్తున్న భారీ వర్షం

పొంగిన కాలువ.. రాకపోకలకు ఇబ్బందులు

కొయ్యూరు: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. శనివారం మధ్యాహ్నం సుమారు గంటపాటు కురిసిన వర్షానికి యూ.చీడిపాలెం పంచాయతీ గొట్లుపాడు రహదారిలో కాలువ ఉప్పొంగి ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. వర్షం కురిసినప్పుడల్లా ఇదే పరిస్థితి నెలకొంటోంది. కొద్దిరోజుల క్రితం ఈ కాలువను దాటేందుకు ప్రవహించిన వలంటీర్ వాహనం కొట్టుకుపోయింది. యూ.చీడిపాలెంలో ఆశ్రమ పాఠశాలతో పాటు మండల పరిషత్ పాఠశాల కూడా ఉన్నాయి. ఈ కాలువ కారణంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. వంతెన నిర్మాణానికి గతంలో రూ.రెండు కోట్లు మంజూరు కాగా టెండర్లు పిలిచారు. పనులు పారంభం కాలేదు.

మనమూ చేద్దాం మట్టి గణపతిని..

వినాయకుని పండుగ వస్తోంది! వినాయక చవితి రోజు మీరు పుస్తకాలు, పూజలో ఉంచి, గణపతికి ఇష్టమైన మధురమైన పిండి వంటలు ఆరగింపజేసి, మీ కోరికలన్నీ కోరే సమయం ఆసన్నమైంది. అయితే మీరు పూజించాల్సిన వినాయకుణ్ని మీరే మీ చిట్టి చేతులతో తయారు చేస్తే 'గణాధిపతి' ఎంతో సంతోషించి వరాలనిస్తాడు. మాకు విగ్రహం చేయడం రాదని చింతించకండి. విగ్రహం తయారు చేసే విధానం గురించి 'సాక్షి' మీడియా గ్రూప్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారి సహకారంతో మీకు శిక్షణనిచ్చేందుకు ఉచిత శిబిరాన్ని నిర్వహిస్తోంది.

ఈ నెల 30వ తేదీన జరిగే ఈ కార్యక్రమంలో 5 నుంచి 16 సంవత్సరాల లోపు ఉన్న బాలలందరూ పాల్గొనవచ్చు. దీనికి ఎటువంటి రుసుము చెల్లించ నక్కరలేదు. బంకమట్టిని సైతం నిర్వాహకులే ఉచితంగా ఇస్తారు. మీరు దిగువ తెలిపిన నంబర్లకు ఫోన్ చేసి పేర్లను నమోదు చేసుకుంటే చాలు. పర్యావరణానికి మేలు చేసే విధంగా మట్టిని ప్రతిమలుగా మలిచి, రూపొందించే విధానాన్ని నేర్పిస్తారు. ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, మీరు తయారు చేసిన వినాయక ప్రతిమలను ఇంటికి తీసుకెళ్లి పూజించండి. శిక్షణకు వచ్చేవారు పాత వాటర్ బాటిల్, పాత వస్త్రం వెంట తీసుకురండి.

అవిఘ్నమస్తు.. అభీష్ట సిద్ధిరస్తు..

శిబిరం చిరునామా : రామకృష్ణ స్కూల్, ఎన్ఎస్టీఎల్ పక్కన, ఎన్ఏడీ జంక్షన్, విశాఖపట్నం

తేదీ: 30-08-2022 (మంగళవారం)

సమయం: ఉదయం 9.30 నుంచి 12.30 వరకు.

రిజిస్ట్రేషన్లకు సంప్రదించవలసిన

ఫోన్ నంబరు : 96660 13544

డాక్టర్ సత్తిరాజుకు సేవా పురస్కారం



సేవా పురస్కారం అందుకుంటున్న సత్తిరాజు

గంగవరం : మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన డా. నిడమర్తి సత్తిరాజుకు మదర్ థెరిసా జీవిత సాఫల్య సేవా పురస్కారం దక్కింది. ఈ నెల 26న విజయవాడలో పిలంత్రోఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన మదర్‌థెరిసా జయంతి కార్యక్రమంలో విజయవాడ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎమ్మెల్సీలు కేఎస్ లక్ష్మణరావు, ఎండీ. రాహుల్లా చేతుల మీదుగా ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు డా. సత్తిరాజు అవార్డు అందుకున్నారు. కోవిడ్ సమయంలో రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో డా.సత్తిరాజు, ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు అందించిన సేవలకు గాను ఈ పురస్కారం లభించింది. ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు ఆకుమర్తి చిన్నా, గంగవరం మండలానికి చెందిన సిటిజన్ సంస్థ అధ్యక్షుడు ఎన్.చిన్నిబాబు, పలువురు ప్రముఖులు సత్తిరాజును అభినందించారు.

ఒకటో తరగతిలో ప్రవేశానికి గడువు పెంపు

అనకాపల్లి టౌన్: ఆర్టీఈ యాక్టు 121–ఇ ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో చేరాలనుకునే పేద విద్యార్థులు స్కూలు మార్పు చేసుకోవడానికి ఈనెల 28వ తేదీ వరకు సమయం పెంచినట్లు డీఈవో లింగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఈ చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేదలకు కేటాయించాలి. 1వ తరగతిలో ప్రవేశం కోరే విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణకు సమయాన్ని పెంచుతున్నట్టు డీఈవో తెలిపారు.

రేపు క్రీడా దినోత్సవం

అనకాపల్లి టౌన్: స్థానిక వి.వి.రమణ రైతు భారతి హాలులో సోమవారం హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహిస్తున్నట్టు అనకాపల్లి బాడీబిల్డర్ ఫిట్‌నెస్ అసోసియేషన్ కార్యదర్శి శిలపరశెట్టి బాబీ శనివారం పేర్కొన్నారు. జిల్లాలో బాడీబిల్డింగ్, వెయిట్‌లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో జాతీయస్థాయిలో రాణించిన విజేతలకు అభినందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.

రూ.166 కోట్ల వ్యయంతో భారీ తాగునీటి ప్రాజెక్టు

- నర్సీపట్నంలో ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి
- వచ్చే నెల ఒకటిన పథకానికి శంకుస్థాపన
- పెద్ద చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసే పెద్ద చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: పట్టణంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రూ.166 కోట్ల వ్యయంతో భారీ తాగునీటి ప్రాజెక్టు నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పేర్కొన్నారు. వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్న నర్సీపట్నం పెద్ద చెరువును ఆయన శనివారం పరిశీలించారు. రైతులు, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి చెరువు స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. సాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను నిర్మిస్తున్నామన్నారు. ప్రాజెక్టు నిర్మాణంతో చెరువులో 365 రోజులు పుష్కలంగా నీరు ఉంటుందన్నారు. దశాబ్దాల కాలం నాటి పంపులతో తరచూ నీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. విస్తరిస్తున్న నర్సీపట్నం మున్సిపాలిటీ అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.166 కోట్ల వ్యయంతో భారీ తాగునీటి ప్రాజెక్టు ఏర్పాటు చేస్తోందన్నారు. కోటవురట్ల మండలం యండపల్లి గ్రామం వద్ద ఉన్న ఏలేరు కాలువ నుంచి నీటిని తీసుకొచ్చి, పెద్దచెరువులో నిర్మిస్తున్న వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లోకి పంప్ చేయటం జరుగుతుందన్నారు. ఇక్కడ శుద్ధి చేసిన నీటిని పట్టణంలోని రిజర్వాయర్ల ద్వారా ప్రజల తాగునీటి అవసరాలకు సరఫరా చేస్తామన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంతో మున్సిపాలిటీలో ఉన్న 17 వేల గృహాలకు తాగునీటి కుళాయిలను ఏర్పాటు చేస్తామన్నారు. పెద్ద చెరువులో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసినా, దిగువ ఆయకట్టు రైతులకు సాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు ఇప్పటికే తీసుకున్నామన్నారు. సెప్టెంబర్ ఒకటో తేదీన ప్రాజెక్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. శంకుస్థాపన ఏర్పాట్ల గురించి మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సూచనలు చేశారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, మున్సిపల్ వైస్‌చైర్మన్లు జి.నర్సింహమూర్తి, తమరాన అప్పలనాయుడు, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు ఏకా శివ, మున్సిపల్ కమిషనర్ కనకారావు, ఇరిగేషన్ ఏఈ రవికుమార్, మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు షేక్ ఉన్నీసా బేగం, కె.శ్రీనివాసరావు, అర్జున్‌రావు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు తదితర్లు ఉన్నారు.

సమగ్ర యాజమాన్యంతో మంచి ఫలితాలు

- కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. లలితా కామేశ్వరి



సూచనలిస్తున్న ప్రధాన శాస్త్రవేత్త లలితా కామేశ్వరి

గంగవరం :సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. పి.లలితాకామేశ్వరి అన్నారు. మండలంలోని పిండికొండవీధిలో గిరిజన రైతులకు పందిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జలశక్తి అభియాన్–2022 కార్యక్రమంలో భాగంగా శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు సాగునీరు ప్రాముఖ్యత, నీటి సంరక్షణ పద్ధతులు, జీడిమామిడి సాగులో తోటల యాజమాన్యం పై అవగాహన కల్పించారు. పందిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు క్షేత్ర స్థాయి ప్రదర్శనలు చేసి గిరిజన రైతులకు సాంకేతిక సహకారం, వృత్తి నైపుణ్యం నేర్పడం జరుగుతుందన్నారు. పీహెచ్ఎం కె.చిట్టిబాబు, శాస్త్రవేత్త పి.రాజశేఖర్, మండల వ్యవసాయాధికారి కె. విశ్వనాథ్, వీఏఏలు బాసంతి, స్వర్ణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొర్ర పండగ సందడి



పండగ సందర్భంగా థింసా నృత్యం చేస్తున్న మహిళలు



కొర్ర పండగకు గుమ్మడి ఆకులు కోస్తున్న గిరిజన మహిళ



కామయ్యపేటలో గ్రామ దేవతకు పూజలు చేస్తున్న గిరిజనుడు

హుకుంపేట: మండలంలోని గిరిజన గ్రామాల్లో కొర్ర పండగ సందడి నెలకొంది. పూర్వీకులు ఏటా రెండురోజుల పాటు నిర్వహించేవారు. వారి ఆచారం ప్రకారం పండగ ప్రారంభమైంది. గ్రామాల్లో గిరిజనులు డప్పు వాయిద్యాలతో సందడి చేస్తున్నారు. గిరిజనులు సాగు చేసే గుమ్మడి, మొక్కజొన్న, బీన్స్, కందులు తదితర పంటలు ఆగస్టులో దిగుబడి వస్తుంటాయి. వీటిని గిరిజనులు ముందుగా శంకుదేవతను పూజించి నైవేద్యంగా అందిస్తారు. అనంతరం మట్టికుండలో భోనం వండుకుని గుమ్మడి కూరతో భుజిస్తారు. వారి స్థోమతను బట్టి మేక లేదా కోడిని బలిచ్చి భోజనానికి బంధువులను ఆహ్వానిస్తారు. రెండో రోజు ఇంటిందరు కలిసి గ్రామ సమీపంలోని గెడ్డల వద్దకు వెళ్లి స్నానాలు చేసి సందడి చేస్తారు. ఈత రానివారు ఆటపాటలు, థింసా నృత్యం చేస్తూ ఉల్లాసంగా గడిపారు.